నోటిఫికేషన్స్

ప్రవేశాలు

జేఎన్‌టీయూహెచ్‌లో ఎంటెక్, ఎంఫార్మసీ

హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూహెచ్- ఫుల్‌టైమ్ ఎంటెక్, ఎంఫార్మసీ రెగ్యులర్ ప్రోగ్రామ్‌లలో స్పాన్సర్డ్ కేటగిరీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్, జగిత్యాల, సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు.
మొత్తం విభాగాల్లో సీట్ల సంఖ్య: 228.
విభాగాలు: ఈఈఈ, మెకానికల్, ఎనర్జీ సిస్టమ్స్, బయో-టెక్నాలజీ, కెమికల్, మెటలర్జికల్, సీఎస్ఈ, ఐటీ, ఈసీఈ, ఫార్మసీ, నానో టెక్నాలజీ, సివిల్, ఎన్విరాన్‌మెంట్, స్పెషియల్ ఐటీ, వాటర్ రిసోర్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్/ఎంసీఏ/ఎంఎస్సీ/ బీఫార్మసీతో పాటు అకడమిక్ సంస్థలు/ పరిశ్రమలు/ రిసెర్చ్ యూనిట్లలో కనీసం రెండేళ్ల పని అనుభవం. గేట్/ జీప్యాట్/ టీఎస్ పీజీఈసెట్-2023లో అర్హత సాధించాలి.
ఎంపిక: విద్యార్హత, గేట్/ జీప్యాట్/ టీఎస్ పీజీఈసెట్-2023 ర్యాంకు ఆధారంగా.
కౌన్సెలింగ్ షెడ్యూల్: 04.10.2023, 05.10.2023, 06.10.2023.
వెబ్‌సైట్: www.jntuh.ac.in

నిట్‌లో బీఎస్సీ- బీఈడీ ఇంటిగ్రేటెడ్ కోర్సు

వరంగల్ నిట్‌లో నాలుగేళ్ల బీఎస్సీ-బీఈడీ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ కోర్సు ప్రారంభం కానుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కోర్సు ప్రారంభం కానుంది. ఎంపికైన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తారు.
మొత్తం సీట్లు: 50
విభాగాలు: మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ.
అర్హత: 2021/ 2022/ 2023 విద్యా సంవత్సరాల్లో 10+2/ ఇంటర్మీడియట్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టులు) 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023 స్కోరు సాధించి ఉండాలి.
ఎంపిక: ఎన్‌సీఈటీ-2023 స్కోరు, రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్, ఓబీసీ- ఎన్‌సీఎల్, జనరల్- ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి రూ.1600. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.800.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 27-09-2023.
మొదటి దశ ఎంపిక జాబితా వెల్లడి: 29-09-2023.
రెండో దశ ఎంపిక జాబితా వెల్లడి: 05-10-2023.
తరగతుల ప్రారంభం: 11-10-2023.
వెబ్‌సైట్: nitw.ac.in
ఆన్‌లైన్ దరఖాస్తు: https://admissions.nitw.ac.in/register/?next=

ఐఐఏడీ, న్యూదిల్లీలో యూజీ, పీజీ

న్యూదిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్ అండ్ డిజైన్ (ఐఐఏడీ) 2023 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్: 200 సీట్లు
విభాగాలు: ఇంటీరియర్ ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్, ఫ్యాషన్ డిజైన్, ఫ్యాషన్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ కమ్యూనికేషన్, కమ్యూనికేషన్ డిజైన్.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో 10+2 (సైన్స్, కామర్స్, హ్యూమానిటీస్/ ఆర్ట్స్) లేదా తత్సమాన అర్హత ఉన్న అభ్యర్థులు అర్హులు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పన్నెండో తరగతి పరీక్షకు హాజరయ్యే లేదా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.
2. పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్: 20 సీట్లు
విభాగాలు: ఫ్యాషన్ బిజినెస్ మేనేజ్‌మెంట్
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ/ యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. చివరి సంవత్సరం డిగ్రీ విద్యార్థులు లేదా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారూ అర్హులే.
ఎంపిక: ఐఐఏడీ డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్, ఐఐఏడీ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 06-12-2023.
ప్రవేశ పరీక్ష తేదీ: 16-12-2023, 17-12-2023.
వెబ్‌సైట్: www.iiad.edu.in

ప్రభుత్వ ఉద్యోగాలు

విజయనగరం జిల్లాలో మెడికల్ ఆఫీసర్, అకౌంటెంట్‌లు

విజయనగరంలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కాంట్రాక్ట్/ అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
- **మెడికల్ ఆఫీసర్:** 01
- **డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్:** 01
- **డిస్ట్రిక్ట్ పీపీఎం:** 01
- **సీనియర్ డీఆర్-టీబీ, టీబీ-హెచ్ఐవీ సూపర్‌వైజర్:** 01
- **అకౌంటెంట్:** 01

అర్హత: పోస్టును అనుసరించి డిగ్రీ, ఎంబీబీఎస్, ఎండీ, ఎంబీఏ, పీజీ, పీజీ డిప్లొమా, డిప్లొమాతో పాటు పని అనుభవం.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను విజయనగరంలోని టీబీ నియంత్రణ కార్యాలయం చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 03-10-2023.
వెబ్‌సైట్: https://vizianagaram.ap.gov.in

రిలయన్స్ ఫౌండేషన్.. 5000 స్కాలర్‌షిప్పులు

మీరు ఏదైనా డిగ్రీ ప్రథమ సంవత్సరం కోర్సు చదువుతున్నారా? రూ.2 లక్షల ఆర్థిక ప్రోత్సాహం పొందాలనుకుంటున్నారా? అయితే రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్పులు సిద్ధంగా ఉన్నాయి. ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత విద్యావంతులను చేసి, దేశాభివృద్ధిలో భాగమయ్యేలా 5000 స్కాలర్‌షిప్పులను ఈ సంస్థ ప్రకటించింది. పరీక్షలో చూపిన ప్రతిభ, అకడమిక్ నేపథ్యం, వ్యక్తిగత సమాచారంతో అర్హులను ఎంపిక చేస్తారు. దరఖాస్తు, పరీక్షల నిమిత్తం ఎలాంటి రుసుమూ చెల్లించనవసరం లేదు!

ఏడేళ్లలో యాభై వేల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను అందించాలని రిలయన్స్ ఫౌండేషన్ 2022లో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా గత ఏడాది 2022-2023 విద్యా సంవత్సరంలో 5000 మంది అండర్ గ్రాడ్యుయేట్లకు అవకాశం కల్పించింది. ఈ ఏడాది 2023-2024 విద్యా సంవత్సరానికి మరో 5000 మందికి అవకాశం కల్పిస్తుంది. వీటికి ఎంపికైనవారికి కోర్సు పూర్తయ్యేంతవరకూ ఆర్థిక ప్రోత్సాహం కొనసాగుతుంది. మెరిట్ కం మీన్స్ ప్రాతిపదికన అందిస్తున్నారు. ఎంపికైనవారు తమ డిగ్రీ వ్యవధిలో రూ.2 లక్షల వరకు ప్రోత్సాహం పొందవచ్చు. ఈ మొత్తాన్ని ట్యూషన్/ హాస్టల్ ఫీజు, ల్యాప్‌టాప్, అకడమిక్ పుస్తకాలు, కోర్సుల కోసం వినియోగించుకోవచ్చు. వీరికి రిలయన్స్ ఫౌండేషన్ నుంచి కెరియర్‌పరమైన సహకారమూ లభిస్తుంది. ఏటా కొంత మొత్తాన్ని విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. నగదు ప్రోత్సాహంతోపాటు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్, వర్క్‌షాపులు, అలమ్నీ నెట్‌వర్క్‌తో అనుసంధానం మొదలైనవన్నీ అదనంగా లభిస్తాయి.

ఎంపిక

విద్యార్థులు రిలయన్స్ ఫౌండేషన్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి. ఇందుకోసం ఫీజు చెల్లించనవసరం లేదు. విజయవంతంగా దరఖాస్తు పూర్తిచేసుకున్నవారికి ఏ తేదీ, ఏ సమయంలో ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహిస్తారో సమాచారం అందుతుంది. ఇది రిమోట్ ప్రోక్టర్డ్ విధానంలో ఉంటుంది. ఇంటర్నెట్ సౌకర్యంతో కంప్యూటర్/ల్యాప్‌టాప్ ఉన్నవారు ఇంటి వద్ద నుంచే ఈ ఆన్‌లైన్ పరీక్ష రాసుకోవచ్చు లేనివారు ఏదైనా ఇంటర్నెట్ కేంద్రానికి వెళ్లి పూర్తిచేసుకోవచ్చు. కెమెరా, మైక్రోఫోన్ ఆన్‌లో ఉంచాలి. వాటిద్వారా పర్యవేక్షణ ఉంటుంది.

పరీక్ష వ్యవధి ఒక గంట. 60 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు వస్తాయి. వెర్బల్, ఎనలిటికల్ అండ్ లాజికల్, న్యూమరికల్ ఎబిలిటీ ప్రశ్నలు ఒక్కో విభాగం నుంచీ 20 చొప్పున ఉంటాయి. ప్రతి సెక్షన్‌నూ 20 నిమిషాల్లో పూర్తిచేయాలి. వెర్బల్ ఎబిలిటీలో.. స్పాటింగ్ ఎర్రర్, సెంటెన్స్ కంప్లీషన్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ ప్రశ్నలు వస్తాయి. ఎనలిటిక్ అండ్ లాజికల్ ఎబిలిటీలో.. సమస్యను విశ్లేషించడం, కారణాలు కనుక్కోవడం, పరిష్కారాన్ని గుర్తించడంపై ప్రశ్నలుంటాయి. న్యూమరికల్ ఎబిలిటీలో.. రేషియో, పర్సంటేజీ, నంబర్ సీక్వెన్స్, డేటా ఇంటర్‌ప్రెటేషన్ నుంచి వీటిని అడుగుతారు.

మాదిరి ప్రశ్నపత్రాన్ని సంస్థ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆప్టిట్యూడ్ టెస్టు స్కోరు, అకడమిక్, పర్సనల్ సమాచారం ఆధారంగా అర్హులను ఎంపికచేస్తారు. విద్యార్థినులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఉంటుంది. ఎంపికైనవారి వివరాలు డిసెంబరులో ప్రకటిస్తారు.

అర్హత

మొదటి సంవత్సరం ఏదైనా యూజీ కోర్సులు రెగ్యులర్ విధానంలో చదువుతున్నవారే వీటికి దరఖాస్తు చేసుకోవాలి. గరిష్ఠ వయసు నిబంధన లేదు.

తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.15 లక్షల లోపు ఉంటేనే అర్హులు. రూ.2.5 లక్షల లోపు ఉన్నవారికి ప్రాధాన్యం.

ఇంటర్/ప్లస్ 2లో 60 శాతం మార్కులు ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: అక్టోబరు 15
వెబ్‌సైట్: https://www.scholarships.reliancefoundation.org/

ఇంటర్ విద్యార్థినుల కోసం...

మీరు బాలికలా? తల్లిదండ్రులకు మీరొక్కరే సంతానమా? ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం కోర్సు చదువుతున్నారా? అయితే మీకోసమే సీబీఎస్ఈ స్కాలర్‌షిప్పులు సిద్ధంగా ఉన్నాయి.

ఈ ఉపకార వేతనాల కోసం సీబీఎస్ఈ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వీటిని రెండేళ్లు అంటే ఇంటర్మీడియట్/ప్లస్ 2 వరకు చెల్లిస్తారు. ప్లస్1 లో 50 శాతం మార్కులు పొందితేనే ప్లస్2 లో ఈ స్కాలర్‌షిప్పు కొనసాగుతుంది.

ఎవరు అర్హులు?

సీబీఎస్ఈ గుర్తింపు పొందిన పాఠశాలలో పదో తరగతి పూర్తిచేసినవారై ఉండాలి. మొదటి 5 సబ్జెక్టుల్లో 60 శాతం మార్కులు సాధించాలి. పదో తరగతిలో ట్యూషన్ ఫీజు నెలకు రూ.1500కు మించి ఉండరాదు. 11, 12 తరగతుల్లో దీనికి 10 శాతం కంటే మించరాదు. వీరు ప్రస్తుతం సీబీఎస్ఈ ప్లస్1 చదువుతుండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: అక్టోబరు 18
వెబ్‌సైట్: https://www.cbse.gov.in/cbsenew/cbse.html

నవోదయల్లో.. లేటరల్ ఎంట్రీ

తొమ్మిదో తరగతిలో ప్రవేశాలు

అత్యున్నత బోధనను ఉచితంగా అందించే వేదికల్లో ముఖ్యమైనవి నవోదయ విద్యా సంస్థలు. వీటిలో అవకాశం వచ్చినవారు ఇంటర్మీడియట్ (ప్లస్ 2) వరకు నిశ్చింతగా చదువుకోవచ్చు. ఈ సంస్థల్లో ఆరో తరగతి నుంచి విద్య ప్రారంభమవుతుంది. ఈ తరగతిలో చేరిన విద్యార్థులు మధ్యలో వైదొలిగితే ఆ ఖాళీలను తొమ్మిదో తరగతిలో భర్తీ చేస్తారు. ఇందుకోసం ఎనిమిదో తరగతి చదువుతోన్నవారు లేటరల్ ఎంట్రీ విధానంలో ప్రవేశ పరీక్ష రాసుకోవచ్చు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తొమ్మిదిలో ఉన్న ఖాళీల భర్తీకి నవోదయ విద్యాసమితి ప్రకటన విడుదల చేసింది.

కేంద్ర మానవవనరుల శాఖ ఆధ్వర్యంలో నవోదయ విద్యాసమితి నడుస్తోంది. ఈ పాఠశాలల నిర్వహణకు అవసరమైన నిధులన్నీ పూర్తిగా కేంద్రమే భరిస్తుంది. ఈ సంస్థల్లో బాలబాలికలు కలిసి చదువుకుంటారు. వసతి విడిగా ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల తోపాటు దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు బోధనతో పాటు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారం అన్నీ ఉచితంగానే అందిస్తారు. అధిక వేతనం ఉన్న ప్రభుత్వోద్యోగుల పిల్లలైతే ఇందుకోసం ప్రతి నెలా రూ.1500 చొప్పున చెల్లించాలి. మిగిలినవారు నెలకు రూ.600 చెల్లిస్తే సరిపోతుంది.

నాణ్యమైన ఆధునిక విద్యను అందించడం నవోదయ విద్యాలయాల ప్రత్యేకత. చదువులకే పరిమితం కాకుండా విద్యార్థులకు పరిసరాలపై అవగాహన కల్పిస్తారు. సంస్కృతి, విలువలు పెంపొందేలా చేస్తారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఉంటుంది. అలాగే ప్రతి విద్యార్థీ మూడు భాషల్లో రాణించేలా కృషి చేస్తారు. ఇందుకోసం హిందీ రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థులను ఇతర రాష్ట్రాలకు, అలాగే ఇతరులను హిందీ రాష్ట్రాలకు పంపుతారు. ఇంటర్‌లో ఉన్నప్పుడు ఐఐటీ-జేఈఈ, నీట్, క్లాట్, ఎన్‌డీఏ ... తదితర పరీక్షల్లో రాణించడానికి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. లేటరల్ ఎంట్రీలో తొమ్మిదో తరగతిలో చేరడానికి పరీక్ష రాయాలి. అందులో ప్రతిభ చూపినవారిని చేర్చుకుంటారు.

ప్రశ్నపత్రం ఇలా...

వంద మార్కులకు నిర్వహించే ఈ పరీక్షలో ఇంగ్లిష్ 15, హిందీ 15, మ్యాథ్స్ 35, సైన్స్ 35 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ సీబీఎస్ఈ ఎనిమిదో తరగతి స్థాయిలో ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. ప్రశ్నపత్రం ఇంగ్లిష్ / హిందీ మాధ్యమాల్లో ఉంటుంది.

ఖాళీలు ఎన్ని?

ఆంధ్రప్రదేశ్‌లో: అనంతపురం 14, చిత్తూరు 19, తూర్పు గోదావరి-1లో 10, గుంటూరు 11, అన్నమయ్య(కడప) 9, కృష్ణా 12, కర్నూలు 6, నెల్లూరు 13, ప్రకాశం 1, 2 ఒక్కోదాంట్లో 14, శ్రీకాకుళం 16, విశాఖపట్నం 11, విజయనగరం 8, పశ్చిమ గోదావరి 8, అల్లూరి సీతారామరాజు(తూర్పు గోదావరి 2) 2
తెలంగాణలో: ఆదిలాబాద్ 9, కరీంనగర్ 5, ఖమ్మం 6, మహబూబ్‌నగర్ 9, మెదక్ 8, నల్గొండ 7, నిజామాబాద్ 16, రంగారెడ్డి 9, వరంగల్ 4 ఉన్నాయి.

ఎవరు అర్హులు?

అర్హత: ప్రస్తుత విద్యా సంవత్సరం (2023-24)లో ఎనిమిదో తరగతి ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతుండాలి.

ప్రవేశం ఆశించే నవోదయ పరిధిలోని పాఠశాలకు చెందినవారై ఉండాలి. ఉన్న ఖాళీలకు ఆయా జిల్లాల్లోని పాఠశాలల విద్యార్థులకే అవకాశం ఉంటుంది. పరీక్ష సైతం ఆ కేంద్రంలోనే రాయాలి.
వయసు: మే 1, 2009 - జులై 31, 2011 మధ్య జన్మించాలి.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: అక్టోబరు 31
పరీక్ష తేదీ: ఫిబ్రవరి 10
పరీక్ష కేంద్రాలు: సంబంధిత నవోదయ విద్యా సంస్థల్లో పరీక్షలు నిర్వహిస్తారు.
వెబ్‌సైట్: https://navodaya.gov.in/

ఎంబీఏ ఎక్కడ మేలు?

మా అబ్బాయి బీటెక్ (కెమికల్ ఇంజినీరింగ్) చేసి ఐసెట్‌కి సిద్ధమవుతున్నాడు. కొందరు టిస్‌నెట్, క్యాట్ లాంటివి రాయించమనీ, మరికొందరు విదేశీ ఎంబీఏ మేలనీ అంటున్నారు. మీ సలహా కావాలి. - ఎస్.పద్మ

మీ అబ్బాయి తన కెరియర్ గురించి ఈ పాటికే ఒక నిర్ణయం తీసుకొనివుంటాడు. ఇంజినీరింగ్ పూర్తయ్యాక కూడా తల్లిదండ్రులు, బంధువులు కెరియర్‌ను నిర్ణయించడం శ్రేయస్కరం కాదు. ఎంటెక్ చేయాలా, ఎంబీఏ చేయాలా, ఎంబీఏ చేస్తే ఇండియా లోనా, విదేశాల్లోనా అనేవి అతనికే వదిలివేయడం మంచిది. తల్లిదండ్రులుగా అన్ని అవకాశాల్లో ఉన్న సాధకబాధకాలు చర్చించి నిర్ణయం మాత్రం తననే తీసుకోనివ్వండి.

ఐసెట్‌లో మంచి ర్యాంకు వస్తే రాష్ట్రంలో ఉన్న మంచి ఎంబీఏ కాలేజీల్లో మాత్రమే చదివే అవకాశం ఉంటుంది. టిస్‌నెట్‌లో మెరుగైన ప్రతిభ కనపరిస్తే టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో మాత్రమే చదివే అవకాశం ఉంటుంది. క్యాట్‌లో మంచి స్కోరు పొందితే ఐఐఎంల్లో, దేశంలో ఉన్న కొన్ని ప్రముఖ బిజినెస్ స్కూళ్లలో ప్రవేశం పొందవచ్చు. కొన్ని ప్రైవేటు బిజినెస్ స్కూల్స్ ప్రత్యేక ప్రవేశపరీక్షలు తామే నిర్వహించి ఎంబీఏ కోర్సులో అడ్మిషన్లు చేపడుతున్నాయి.

విదేశాల్లో ఎంబీఏ విషయానికొస్తే జీమ్యాట్ తోపాటు టోఫెల్/ఐఈఎల్‌టీఎస్‌లో మంచి స్కోరు పొంది, ప్రముఖ యూనివర్సిటీల్లో ప్రవేశానికి ప్రయత్నాలు చేయవచ్చు. సాధారణంగా విదేశాల్లో ఎంబీఏ చేయడానికి కనీసం రెండేళ్ల ఉద్యోగానుభవం ఉండటం మంచిది. ప్రపంచ ప్రఖ్యాత బిజినెస్ స్కూళ్లలో ఎంబీఏ చదవాలంటే కనీసం కోటి రూపాయలు ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

సబ్జెక్టు నచ్చలేదా.. మరి మార్కులు?

అందరికీ అన్నీ నచ్చాలని లేదు. కొందరికి కొన్ని పాఠ్యాంశాలంటే ప్రత్యేక ఆసక్తి. మరి కొన్నిటిపై అసలు ఇష్టం ఉండదు. కానీ పరీక్షల కారణంగా అన్ని సబ్జెక్టులనూ తప్పకుండా చదవాల్సిందే కదా? అలాంటప్పుడు ఏ మెలకువలు పాటించాలో చూద్దామా?

మనోజ్‌కు గణితం అంటే ఎంతో ఇష్టం. ఎంత కఠినమైన సమస్యలనైనా చిటికెలో పరిష్కరిస్తాడు. స్నేహితులు ఏమైనా సందేహాలు అడిగినా వారికి సులువుగా అర్థమయ్యేలా వివరిస్తాడు. కానీ సైన్స్ చదవాలంటే భయపడతాడు. రిత్విక్‌కు చరిత్ర అంటే ప్రాణం. ఏ యుద్ధం ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, ఎవరెవరి మధ్య జరిగింది. దాని పర్యవసానాలేంటనే విషయాన్ని అనర్గళంగా చెప్పేస్తుంది. లెక్కలు చేయాలంటే మాత్రం భయంతో వణికిపోతుంది. ఎంతో కష్టపడి పాస్‌మార్కులు మాత్రం తెచ్చుకోగలుగుతుంది.

ఎన్నో కారణాలు

ఒక పాఠ్యాంశం అంటే ప్రత్యేక అభిమానానికీ, మరో దానిపై విముఖతకూ అనేక కారణాలు ఉంటాయి. ఉదాహరణకు మీకు ఒకప్పుడు లెక్కలంటే భయం. కానీ మీ చిన్నతనంలో ఉపాధ్యాయులు గణితాన్ని అర్థమయ్యేలా బోధించారనుకుందాం. అప్పుడు దానిపై ప్రత్యేకమైన ఆసక్తి ఏర్పడే అవకాశం ఉంటుంది.

- ఒక్కోసారి ప్రత్యేక కారణమంటూ లేకపోయినా.. ఏదైనా సబ్జెక్టు చదవాలంటే విసుగ్గా అనిపించవచ్చు. లేదా భవిష్యత్తులో దానివల్ల పెద్దగా ప్రయోజనాలు లేవనే అభిప్రాయానికి వచ్చి.. అదంటే అయిష్టతను పెంచుకోవచ్చు.
- ఒక్కోసారి అధ్యాపకులు బోధించే విధానం మీకు నచ్చకపోవచ్చు. దానివల్ల కూడా ఆ పాఠ్యాంశంపై అయిష్టత కలిగే అవకాశం ఉంది.

దృక్పథం మారితే...

ఈ సమస్య నుంచి బైటపడాలంటే మీ ఆలోచనా విధానంలో తప్పకుండా మార్పు రావాలి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చదివే పాఠ్యాంశాల మీద ఆసక్తిని పెంచుకోవాలి. మీకు ఇష్టమైన సబ్జెక్టులో ఎన్ని ఎక్కువ మార్కులు తెచ్చుకున్నా.. మిగతా వాటిల్లో తక్కువ మార్కులు వస్తే మొత్తం మార్కులు తగ్గిపోతాయి. అలాకాకుండా అన్నిటిలోనూ ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే.. మొత్తం మార్కులు పెరిగి.. మంచి ర్యాంకునూ సాధిస్తారు. కాబట్టి సాధ్యమైనంత వరకూ పాఠ్యాంశాలపై అనాసక్తినీ, భయాన్నీ పెంచుకోకుండా ఉండాలి. ఒకవేళ అంతగా ఆసక్తి లేకపోయినా.. దానిపైన ఎలాగైనా ఇష్టాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి.

- మీకు ఇష్టంలేని సబ్జెక్టులో మీ స్నేహితులకు ఎక్కువ మార్కులు వస్తాయనుకుందాం. అలాంటప్పుడు వారిని అడిగి మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. దానిపై ఆసక్తి పెరగాలంటే ఏం చేయాలో కూడా వాళ్లను అడిగి తెలుసుకోవచ్చు.
- భవిష్యత్తులో ఇంటర్వ్యూలకు హాజరైనప్పుడు.. మీకు సంబంధిత విషయ పరిజ్ఞానం ఉపయోగపడుతుంది అనుకుందాం. అలాంటప్పుడు ఇప్పటి నుంచీ దీంట్లో నైపుణ్యం సాధించడం వల్ల ప్రయోజనం ఉంటుంది.
- మొదటినుంచీ తక్కువ మార్కులు వస్తున్నాయనే కారణంతో సంబంధిత సబ్జెక్టును నిర్లక్ష్యం చేయడమూ సరికాదు. దానికి అదనపు సమయాన్ని కేటాయించాలి.
- ఎక్కువ సమయాన్ని వెచ్చించి ఆస్వాదిస్తూ చదవడం వల్ల కొంత కాలానికి దానిపై ఆసక్తి పెరుగుతుంది.
- కొన్ని పాఠ్యాంశాలపై ముందు నుంచీ మీకున్న దురభిప్రాయాన్ని చెరిపేయడానికి ప్రయత్నించాలి. దానిపై లేనిపోని భయం తొలగించుకోవాలి. కొంతమందికి ఎక్కువ మార్కులు వస్తున్నప్పుడు నాకు మాత్రం ఎందుకు రావడంలేదని ప్రశ్నించుకోవాలి. ఆసక్తి లేకపోవడమే చాలావరకూ కారణం కాబట్టి స్వీయ ప్రేరణ ద్వారా ఇష్టాన్ని పెంచుకోవాలి.
- 'ఎంత చదివినా ఇది ఇంతే. అర్థంకాదు.. ఎక్కువ మార్కులూ రావు' అనుకుంటే ఎప్పటికీ దాంట్లో నైపుణ్యం సాధించలేరు. అర్థంకాని దాన్ని పదేపదే చదవడం, ఆ సబ్జెక్టులో మెరుగ్గా ఉండే స్నేహితులను అడిగి తెలుసుకోవడం చేయొచ్చు. లేదా దానిలో అంతర్జాలంలో అందుబాటులో ఉండే ఆసక్తికరమైన వీడియోలనూ చూడొచ్చు.
- చివరగా ఇక్కడో విషయాన్ని గుర్తుంచుకోవాలి. పరిష్కారం లేని సమస్యంటూ ఉండదు. మనసుంటే మార్గం తప్పకుండా ఉంటుంది. దాన్ని అనుసరించడం ద్వారా అనుకున్నది సాధిస్తారు కూడా.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

మార్కెట్ రిసెర్చ్
సంస్థ: మార్కెటిసర్స్ కన్సల్టింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: డేటా ఎనాలిసిస్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, రిపోర్ట్ రైటింగ్, రిసెర్చ్ అండ్ ఎనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/17a748

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: యాక్స్ కన్సల్వెన్సీ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 5
అర్హతలు: ఇంగ్లిష్ రాయడం, మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/6796e4

హైదరాబాద్‌లో

మేనేజ్‌మెంట్
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.6,000-8,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
internshala.com/i/deaf02

గ్రాఫిక్ డిజైన్
సంస్థ: టైలర్‌ఫిట్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: గ్రాఫిక్ డిజైన్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/9180f5

సోషల్ మీడియా మేనేజ్‌మెంట్
సంస్థ: ఓగండ్‌కొవరల్డ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 4
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/6f7846

మార్కెటింగ్
సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 4
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/aab80d

కంటెంట్ క్రియేషన్
సంస్థ: మెడ్‌బ్లూన్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 4
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, కేన్వా, ఫిగ్మా నైపుణ్యాలు
internshala.com/i/fb7ca5

అప్లైడ్ సైకాలజీ
సంస్థ: డీప్‌థాట్ ఎడ్యుటెక్ వెంచర్స్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 5
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/a650bc

మార్కెట్ రిసెర్చ్
సంస్థ: ఆర్టిస్టో టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: ఇంగ్లిష్ మాట